జనప్రియనగర్‌లో అన్నీ సమస్యలే

- రోడ్లు, డ్రైయినేజీలు కరువు
- ఇళ్ల చుట్టూ చేరుతున్న మురుగు
- కాలనీలో ఎక్కడి చెత్త అక్కడే
- పట్టించుకోని అధికారులు



కాలనీలో అధ్వానంగా ఉన్న డ్రైయినేజీ



కాలనీలోని మట్టి రోడ్లు

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని జనప్రియనగర్ కాలనీలో నెలకొన్న సమస్యలతో కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీలో రోడ్లు, డ్రైయినేజీ సౌకర్యం లేదు. దీంతో డ్రైయినేజీ ఇళ్ల చుట్టూ చేరి దుర్గంధం వెదజల్లుతోంది. కాలనీలో సుమారు 700 మంది జనాభా ఉంటున్నారు. వర్షాకాలంలో కాలనీ మొత్తం నీటితో మునిగిపోతుంది. కాలనీలో అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి నెలకొంటోంది. వీధి దీపాలు లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

కాలనీ విస్తీర్ణం పెరుగుతున్న ప్రభుత్వం కనీసం రోడ్లు, డ్రైయినేజీలు, వీధి దీపాలు, చెత్త సేకరణ బండ్లను కేటాయించలేక పోతోంది. ఫలితంగా కాలనీవాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీలో దోమల బెడద తీవ్రంగా ఉంది. పలువురు జ్వరాల బారిన పడి ఆస్పత్రులకు పాలైన ఘటనలు ఉన్నాయి. వీధి దీపాలు లేకపోవడంతో రాత్రిళ్లు ఈ రోడ్డు గుండా వచ్చే వారు జంకుతున్నారు. కాలనీ మొత్తం మట్టి రోడ్డు కావడంతో ఇబ్బందిగా మారింది.

అంతేకాకుండా కాలనీలో దొంగల భయం ఎక్కువగా ఉందని కాలనీవాసులు పేర్కొంటున్నారు. కాలనీలో మున్సిపల్ అనుమతి తీసుకొని ఇళ్ల నిర్మాణం చేపట్టామని, పన్నులు సైతం చెల్లిస్తున్నామని కానీ అధికారులు తమకు సౌకర్యాలను కల్పించడం లేదంటు కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రోడ్లు ఏర్పాటు చేయాలి

వర్షాకాలంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. రోడ్డు, వీధి దీపాల సౌకర్యం లేదు. రోడ్డు సౌకర్యం లేకపోవడంతో నడవలేక పోతున్నాం. ఇంటి పన్నులు చెల్లిస్తున్నాం. అధికారులు మాత్రం సౌకర్యాలు కల్పించడం లేదు.

– శివప్రసాద్, కాలనీవాసి

ఎన్నోసార్లు విన్నవించాం

కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులు పలుమార్లు విన్నవించారు. అయినా స్పందన లేదు. కాలనీలో అనేక సమస్యలు నెలకొన్నాయి. అధికారులు స్పందించడం లేదు.

– నర్సింగ్‌రావు, కాలనీవాసి

గ్రామాల్లో తాగునీటి తండ్లాట

- ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా
- పొలాల నుంచి నీటిని తెచ్చుకుంటున్న గ్రామస్తులు



గడ్కోల్‌లో ట్యాంకర్ వద్ద మహిళలు



ముషీర్‌నగర్‌లో బోరు వద్ద మహిళలు,



తాటిపల్లిలో ద్విచక్ర వాహనంపై నీటి కోసం వెళ్తున్న గ్రామస్తుడు

సిరికొండ: వేసవి నేపథ్యంలో మండలంలోని కొన్ని గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తుతోంది. ఎండలు ముదురుతున్న కొద్దీ సమస్య జఠిలమవుతోంది. మిషన్ భగీరథ గ్రిడ్ ద్వారా నీటి సరఫరా తగ్గిపోవడంతో గ్రామాల్లో సమస్య మొదలైంది. గ్రామాలకు సమీపంలోని వ్యవసాయ బోర్ల నుంచి నీటిని తెచ్చుకుంటున్నారు. కొన్ని గ్రామాల్లో జీపీ వారు ట్యాంకర్ల ద్వారా వాడవాడకు సరఫరా చేస్తున్నారు. ముషీర్‌నగర్, తాటిపల్లి, గడ్కోల్, హుస్సేన్‌నగర్, తాళ్లరామడుగు తదితర గ్రామాల్లో నీటి సమస్య అధికంగా నెలకొంది. గ్రామాల్లో కొందరు సొంతంగా బోర్లు వేసుకున్న వారిని రిక్వెస్ట్ చేసి నీళ్లను తెచ్చుకుంటున్నారు. గ్రామీణ నీటి పారుదల శాఖ అధికారులు తాటిపల్లిలో 800 ఫీట్ల లోతు బోరు తవ్వించినా చుక్క నీరు రాని దుస్థితి నెలకొంది. సమస్య నివారణకు గ్రామంలో బోర్లను అద్దెకు తీసుకొని నీటిని అందిస్తున్నారు. తాటిపల్లిలోని ఎస్సీ, బీసీ కాలనీల్లో నీటి సమస్య తీవ్రంగా ఉంది. గ్రామ సమీపంలోని వ్యవసాయ బోర్ల నుంచి ద్విచక్ర వాహనాలు, సైకిళ్లపై, నడుచుకుంటు నీళ్లను తెచ్చుకుంటున్నారు. మండలంలో భూగర్భజలాలు అడుగంటడంతో బోర్లు ఎత్తిపోయి నీళ్ల ఇక్కట్లు మొదలయ్యాయి. నీటి సమస్యను పరిష్కరించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ట్యాంకర్ కోసం ఎదురుచూస్తున్నాం



మాకు నల్లాల ద్వారా నీళ్లు రావడం లేదు. జీపీ వారు ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. ట్యాంకర్ ఎప్పుడు వస్తుందో తెలియక ట్యాంకర్ కోసం ఎదురు చూస్తున్నాం. తగినంత నీరు లేక ఇబ్బందులు పడుతున్నాం.

– రామగంగు, గడ్కోల్

ఇబ్బందులు పడుతున్నాం



మా కాలనీలో నీటి సమస్య తీవ్రంగా ఉంది. ఉదయం, సాయంత్రం రెండు పూటలా ఇంటికి కావాల్సిన నీటిని వ్యవసాయ బోరు వద్ద నుంచి బిందెలు, బకెట్లతో మోసుకుంటున్నాం. ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు నీటి సమస్యను తీర్చాలి

– బరిగెల రమేశ్, తాటిపల్లి

బోర్లను అద్దెకు తీసుకుంటున్నాం



నీటి ఎద్దడి ఉన్న గ్రామాల్లో గ్రామస్తులు కొందరు సొంతంగా వేసుకున్న బోర్లను అద్దెకు తీసుకొని నీటిని అందిస్తున్నాం. బోర్లు అందుబాటులో లేని చోట ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నాం. నీటి సమస్య నివారణకు తగిన చర్యలు చేపడుతున్నాం.

– హర్షత్, ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్

రౌడీషీటర్లపై దృష్టి సారించాలి

సీపీ సాయిచైతన్య



పీఎస్‌లో రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న సీపీ సాయిచైతన్య

ఖలీల్‌వాడి: రౌడీషీటర్లపై పోలీసులు దృష్టి సారించాలని సీపీ సాయిచైతన్య సూచించారు. వారు మళ్లీ ఎలాంటి నేరాలకు పాల్పడకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలోని నార్త్ రూరల్ సర్కిల్ కార్యాలయంతో పాటు ఐదవ టౌన్ పోలీస్‌స్టేషన్‌ను గురువారం సాయంత్రం పరిశీలించారు. పోలీస్‌స్టేషన్‌లోని రికార్డు, కంప్యూటర్ గదులను పరిశీలించి కేసుల వివరాలను సీఐ శ్రీనివాస్, ఎస్సై గంగాధర్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నార్త్ సీఐ పరిధిలోని పీఎస్‌ల వివరాలను మ్యాప్‌ను పరిశీలించి అక్కడ ఉండే పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సిబ్బందికి వివరించారు. సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆయన వెంట పోలీసు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

ఇంజినీరింగ్ కళాశాలను మంజూరు చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నిజామాబాద్‌అర్బన్: జిల్లాకు ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలను మంజూరు చేయాలని ఏబీవీపీ నాయకులు అదనపు కలెక్టర్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ ఇందూరు విభాగ్ కన్వీనర్ శశిధర్ మాట్లాడుతూ.. జిల్లాలో తెయూకి సంబంధించి ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలను మంజూరు చేసే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో సునీల్, నరేందర్, దుర్గాదాస్, ఇంద్రసేన, వేణు, శివర్ధన్, అభినవ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

కంజర్ జెడ్పీహెచ్‌ఎస్‌కు బీరువాలు ప్రదానం



విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు

మోపాల్: మండలంలోని కంజర్ జెడ్పీ ఉన్నత పాఠశాలకు రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో రూ.50వేల విలువైన 5 బీరువాలను గురువారం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు విజయరావు మాట్లాడుతూ.. పాఠశాలలో లైబ్రరీ పుస్తకాలు, ల్యాబ్ పరికరాలు, ముఖ్యమైన పాఠశాల పుస్తకాలు భద్రపర్చేందుకు బీరువాలు అందజేశామని తెలిపారు. అనంతరం పాఠశాలలో ఆరోగ్య, దంతాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. దంత వైద్యనిపుణుడు రొటేరియన్ కొండ అమర్నాథ్ మాట్లాడుతూ.. స్వీయ సంరక్షణే పరిపూర్ణ ఆరోగ్య రక్షణ అని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు టూత్ పేస్టులు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గంగారెడ్డి, ప్రతినిధులు బీరెల్లి నర్సింగ్‌రావు, గుర్విత్ సింగ్, తులసీదాస్ పటేల్, బాబూరావు, పాఠశాల హెచ్‌ఎం గోపాల్‌చారి, సమన్వయకర్త గోపాలకృష్ణ, ఉమా గౌరి, వెంకటలక్ష్మి, రాణి, కాంతి కిరణ్, విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి



సభలో మాట్లాడుతున్న శ్రీనివాస్

డిచ్‌పల్లి: ప్రభుత్వం జీపీ, మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం డిచ్‌పల్లి మండలం ఘన్‌పూర్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి యూనియన్ల విలీన సభకు తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దాసు, విలీన సభ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు శివబాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం కార్మికులను పర్మినెంట్ చేసి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌ను తీసుకొచ్చి కార్మికులకు మరణ శాసనం విధిస్తోందని విమర్శించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆకుల పాపయ్య, యాదయ్య, శివబాబు, భూమన్న, శ్యాంసన్, వెంకన్న, సాయినాథ్, అబ్దుల్, గంగాధర్, కార్తిక్, నర్సిరెడ్డి, పోశెట్టి, జీపీ, కార్మికులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న అసురవేదం నాటిక ప్రదర్శన

నిజామాబాద్ రూరల్: నగరంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో సాహితీ విద్యానికేతన్, బూర్గం సంస్కార భారతి ట్రస్ట్ మా నిజామాబాద్ థియేటర్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం రాత్రి అసురవేదం నాటికను ప్రదర్శించారు. చిన్నారులు ప్రదర్శించిన నాటిక ఆకట్టుకుంది. కార్యక్రమానికి హాజరైన డీఈవో అశోక్ నాటిక ప్రదర్శించిన చిన్నారులను అభినందించారు. కార్యక్రమంలో సుదర్శన్, కిశోర్, శ్యాంసుందర్‌రెడ్డి, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

సమష్టి కృషితో జిల్లాకు పేరు తేవాలి



డైరీని ఆవిష్కరిస్తున్న కలెక్టర్

నిజామాబాద్ అర్బన్: ప్రభుత్వ ఉద్యోగులు సమష్టి కృషితో పనిచేసి జిల్లాకు మంచి పేరు తేవాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు అన్నారు. కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో జిల్లా బీసీ ఉద్యోగుల సంఘం డైరీని కలెక్టర్ గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, రెడ్ క్రాస్ చైర్మన్ బుస ఆంజనేయులు, బీసీ సంక్షేమ శాఖ అధికారిణి స్రవంతి, కరిపె రవీందర్, చిట్టి నారాయణరెడ్డి, చంద్ర మోహన్, ప్రభాకర్, కరిపె మధుసూదన్, భూమన్న, సుధాకర్, ఉత్తమ్, నర్సయ్య, జి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

అభిమానం.. రక్తదానం



రక్తదానం చేస్తున్న అభిమానులు

నిజామాబాద్‌నాగారం: సినీ హీరో రామ్‌చరణ్ జన్మదినం సందర్భంగా గురువారం రెడ్‌క్రాస్ సొసైటీలో పలువురు అభిమానులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా చిరంజీవి యువత రాష్ట్ర కార్యదర్శి బింగి మోహన్ మాట్లాడుతూ.. చిరంజీవి చేపట్టిన రక్తదాన మహా ఉద్యమం నిరంతం కొనసాగుతుందని అన్నారు. కార్యక్రమంలో తెలుగువెలుగు సమాఖ్య కార్యదర్శి చంద్రశేఖర్, జనసేన జిల్లా అధ్యక్షుడు గుండా సంతోష్, శ్రీధర్, రామ్‌చరణ్, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్లను అమలు చేయాలి

నిజామాబాద్ నాగారం: తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 2న తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను గురువారం నగరంలోని కేర్ డిగ్రీ కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బుస ఆంజనేయులు, పొల్కం గంగాకిషన్, కరిపె రవీందర్, దర్శనం దేవేందర్, కొయ్యడ శంకర్, శ్రీలత, చంద్రమోహన్, చంద్రకాంత్, దారం భూమన్న, బాలన్న, అజయ్, వాసం జయ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

ధర్పల్లి: ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో వచ్చే నెల 14 నుంచి విశారదన్ మహరాజ్ చేపట్టనున్న లక్ష కిలో మీటర్ల మా భూమి రథయాత్ర కరపత్రాలను డీఎస్‌పీ ప్రతినిధులు మండల కేంద్రంలో గురువారం ఆవిష్కరించారు. తెలంగాణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ రాజ్య స్థాపనకు, ప్రజా సమస్యల పరిష్కారానికి విశారదన్ మహరాజ్ ఏప్రిల్ 14న ఆదిలాబాద్ నుంచి రథయాత్రను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ వరకు మూడు సంవత్సరాల మూడు నెలల పాటు ఈ యాత్ర కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రశాంత్, మహిపాల్, కిషన్, సాయి, నర్సయ్య, రమేశ్, మధుకర్ పాల్గొన్నారు.

మీనాక్షి నటరాజన్‌ను కలిసిన కాంగ్రెస్ నేతలు

నిజామాబాద్ సిటీ: జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు ఢిల్లీ వెళ్లారు. గురువారం తెలంగాణ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌ను యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు విపుల్‌గౌడ్ కలిశారు. యువజన కాంగ్రెస్ చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో తీసుకెళ్లాలని యూత్ కాంగ్రెస్ నాయకులకు సూచించారు. యూత్ కాంగ్రెస్ నేతలు నరాల నిహార్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ల్యాప్‌టాప్ అందజేత

ఖలీల్‌వాడి: నిజామాబాద్ రైల్వే పోలీస్‌స్టేషన్‌లో బాధితుడికి ల్యాప్‌టాప్ అందించినట్లు రైల్వే ఎస్సై సాయిరెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం ఉదయం తిరుపతి నుంచి వచ్చిన రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లో ఓ ల్యాప్‌ట్యాప్ లభించింది. దానిలోని వివరాలను సేకరించిన తర్వాత బాధితుడికి అందించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

సంపత్ కుటుంబానికి న్యాయం చేయాలి

నిజామాబాద్‌నాగారం: పోలీస్ కస్టడీలో మరణించిన సంపత్‌కుటుంబానికి న్యాయం చేయాలని పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ అన్నారు. గురువారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. సంపత్ మరణానికి పోలీసులు బాధ్యత వహించాలన్నారు. సంపత్ భార్యకు ఉద్యోగం, నష్టపరిహారం ఇవ్వాలన్నారు. ఘటనపై న్యాయ విచారణ చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సంగం, యెడ్ల రాము, ఆల్గోట్ రవీందర్, సభ్యులు పాల్గొన్నారు.

మార్కెట్‌లో సమస్యల పరిష్కారానికి కృషి

- నిజామాబాద్ ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి



గాంధీగంజ్‌లో సూచనలు చేస్తున్న చైర్మన్

సుభాష్‌నగర్: గాంధీగంజ్‌లో ఉన్న కూరగాయల రిటైల్ మార్కెట్‌లో విక్రయదారులకు ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి అన్నారు. గురువారం నగరంలోని గాంధీగంజ్‌ను సందర్శించారు. మార్కెట్‌లో వినియోగదారులకు ఇబ్బందులు కలగకుండా కూరగాయలు విక్రయించుకోవాలన్నారు. విక్రయదారులకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని, మూత్రశాలలు, మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా విక్రయదారులు, రైతులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారం కోసం మార్కెట్ సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేశారు. అనంతరం డ్రైయినేజీ మరమ్మతుల పనులను పరిశీలించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ సిబ్బంది ఉన్నారు.

ముగిసిన రైతుసంఘం మహాసభలు



సభలో మాట్లాడుతున్న పశ్యపద్మ

నిజామాబాద్ సిటీ: రైతు సమస్యల పరిష్కారం ప్రొఫెసర్ స్వామినాథన్ కమిషన్ చేసిన సిఫారసులకు చట్టబద్ధత కల్పించి వాటిని అమలుచేయడం తోనే సాధ్యమవుతుందని వక్తలు అభిప్రాయపడ్డారు. జిల్లా కేంద్రంలోని బీఎల్‌ఎస్ గార్డెన్‌లో కొనసాగుతున్న రైతు సంఘం మహాసభలు గురువారం ముగిశాయి. సమావేశంలో నూతన కార్యవర్గాలను ఎన్నుకున్నారు. పలు ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. రాష్ట్రంలోని పోడు భూములకు, సాదా బైనామా దరఖాస్తు దారులకు పట్టాలు ఇచ్చి, పంటలకు పంటల బీమా పథకం ఏర్పాటు చేయాలన్నారు. నకిలీ విత్తనాలు సరఫరాచేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో నాయకులు సుధాకర్, ఓమయ్య, వార్ల వెంకటయ్య, కె గోవింద్, కంబాల శ్రీనివాస్, కొల్లూరి రాజయ్య, ప్రభు లింగం, రామచంద్రం, దేవీదాస్, సారంగపాణి, బొల్లు ప్రసాద్, రాజేశ్, దొండపాటి రమేశ్ పాల్గొన్నారు.

‘ఒకే దేశం – ఒకే ఎన్నిక’ బీజేపీ దృష్టికోణం



సమావేశంలో మాట్లాడుతున్న దినేశ్ కులాచారి

డిచ్‌పల్లి: ఒకే దేశం.. ఒకే ఎన్నిక బీజేపీ దృష్టికోణమని పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి అన్నారు. డిచ్‌పల్లి మండలం బర్ధిపూర్ శివారులోని తిరుమల నర్సింగ్ కాలేజీలో గురువారం నిర్వహించిన ‘ఒకే దేశం – ఒకే ఎన్నిక’, భారతదేశంలో ఎన్నికల సంస్కరణల కార్యశాల కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. దేశవ్యాప్తంగా పదేపదే జరిగే ఎన్నికల వల్ల అభివృద్ధి కార్యక్రమాలు అడ్డంకులకు గురవుతుండటమే కాకుండా, ప్రజాధనం వృధాగా ఖర్చవుతోందన్నారు. కార్యక్రమంలో పద్మారెడ్డి, చంద్రకాంత్, సతీశ్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, శంకర్‌రెడ్డి, ఓంసింగ్, అమంద్ విజయ్‌కృష్ణ, స్రవంతి, సురేశ్, చౌకి లక్ష్మణ్, నవీన్, సుదర్శన్, బాలన్న, విష్ణు, రత్నం పటేల్, విద్యార్థులు పాల్గొన్నారు

వంతెన పనులను త్వరగా పూర్తి చేయాలి

సిరికొండ: గడ్కోల్ వద్ద కప్పలవాగుపై నిర్మిస్తున్న వంతెన పనులను త్వరగా పూర్తి చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి డిమాండ్ చేశారు. గురువారం గడ్కోల్‌లో బస్టాండ్ నుంచి వాగు వరకు పార్టీ శ్రేణులతో ర్యాలీగా వెళ్లి వంతెన పనులను పరిశీలించారు. నాయకులు రామస్వామి, రాజేశ్వర్‌రెడ్డి, నక్క రాజేశ్వర్, రుమాండ్ల శ్రీనివాస్, సంజీవ్‌రెడ్డి, పెద్ద కొండయ్య, సంద్ర శంకర్, రామాగౌడ్, కిరణ్, మారుతి, అజయ్, ప్రభాకర్, వీడీసీ చైర్మన్ రవీందర్‌గౌడ్, పాల్గొన్నారు.

గల్ఫ్ బాధితుడికి పరామర్శ

సిరికొండ: దుబాయిలో పని సరిగా లేక ఇబ్బంది పడుతూ బీజేపీ నాయకుల చొరవతో క్షేమంగా స్వదేశానికి చేరిన ధర్మపురిని దినేశ్ కులాచారి పరామర్శించారు. గల్ఫ్‌కు పంపిన ఏజెంట్ వివరాలను ఆరా తీశారు. మరొకరికి ఇలా జరగకుండా ఉండేలా ఏజెంట్‌పై తగిన చర్యలు తీసుకునేలా చూస్తామన్నారు. ఆయన వెంట నాయకులు ఉన్నారు.

జీజీహెచ్‌లో వర్క్‌షాప్



నిజామాబాద్‌నాగారం: హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ ఆధ్వర్యంలో బేసిక్ సర్జికల్ స్కిల్స్‌పై యశోద వైద్యులు గురువారం నగరంలోని జీజీహెచ్‌లో వర్క్‌షాప్ నిర్వహించారు. వైద్యులు రాజేశ్‌గౌడ్, మణిదీప్ బిల్లా ఆధ్వర్యంలో అత్యాధునిక లాప్రోస్కోపి సర్జరీపై శిక్షణ శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, విజయ్ కుమార్, ఎన్ బాలరాజు, రాకేశ్, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	90,800	వెండి(కిలో)	1,04,000
22 క్యారెట్స్	83,805	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	140
		లైవ్	90
స్కిన్‌లెస్	160	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	12	గాజరుగడ్డ	30	50
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	50	70	దోసకాయ	30	50
దొండకాయ	30	60	ఆలుగడ్డ	20	40
బీర్నిసుకాయ	30	50	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	50	గోబిపువ్వు	15	30
వంకాయ	10	20	బీట్‌రూట్	20	40
పాలకూర	20	40	కరివేపాకు	70	120
మెంతికూర	30	50	చామగడ్డ	50	70
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	40	60
పుదీనా	30	50	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	35	60			

– సుభాష్‌నగర్

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మ్యాడ్ స్క్వేర్(తెలుగు)-10.45, 1.20, 4.20, 7.20, 10.20
స్క్రీన్-2	వీర ధీర శూరన్(తెలుగు)-10.50, 7.40
	రాబిన్‌హుడ్(తెలుగు)-1.40
	ఎల్-2 ఎంపురాన్(తెలుగు)-4.20, 10.30
స్క్రీన్-3	వీర ధీర శూరన్(తెలుగు)-1.30
	రాబిన్‌హుడ్(తెలుగు)-4.30, 7.30, 10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	రాబిన్‌హుడ్(తెలుగు)-10.10, 1.20, 4.30, 7.40, 10.50
స్క్రీన్-2	ఎల్-2 ఎంపురాన్(తెలుగు)-10.10
	కోర్ట్(తెలుగు)-1.45
స్క్రీన్-3	వీర ధీర శూరన్-పార్ట్-2 -10.05, 4.10, 7.30, 10.50
	మ్యాడ్ స్క్వేర్(తెలుగు)-1.25
స్క్రీన్-4	మ్యాడ్ స్క్వేర్(తెలుగు)-10.00
	ఎల్-2 ఎంపురాన్ -12.45, 7.25, 11.00
	కోర్ట్(తెలుగు)-4.20
లలితామహల్	కోర్ట్, దేవి రాబిన్‌హుడ్
నటరాజ్	షణ్ముఖ, విజయ్ మ్యాడ్ స్క్వేర్

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

99122 20764
90102 86628 (నిజామాబాద్)
94920 10949 (బోధన్, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్)

Office mail : nzbadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.

ఆర్మూర్ సి. ప్రభాకర్ ACO : 9010585333
నిజామాబాద్ అర్బన్ & రూరల్ జి. రాంనాథ్ : 9849180084
బాల్కొండ ప్రవీణ్ : 7893150102
బోధన్ ఎ.శివ : 9848956776
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899